## వాస్తవాల పట్టిక

# ఇంటర్ సెక్స్

### 'మధ్యలింగ' కు అర్థం ఏమిటి?

మధ్యలింగ వ్యక్తులు సాధారణ పురుష లేదా స్త్రీ శారీర లక్షణాలకు (లింగావయవ నిర్మాణం, బీజకోశాలు మరియు క్రోమోసోములు) సరిపడని భిన్నమైన శరీర లక్షణాలతో జన్మిస్తారు.

మానవ శరీర నిర్మాణంలో విశాలమైన పరిధిలో ఉన్న పలురకాల శరీర నిర్మాణ వ్యత్యాసాల గుర్తింపుకు 'మధ్యలింగ' (intersex) అన్న పదం ఒక ఛత్రం (umbrella) వంటిది. కొన్ని సందర్భాలలో మధ్యలింగ విలక్షణాలు జననం సందర్భంగానే కనిపిస్తాయి కానీ మరి కొన్నింటిలో వాటిని యవ్వన దశలోనే చూడగలము. కొన్ని జన్యు సంబంధమైన మధ్యలింగ లక్షణాలు పైకి అసలెప్పటికీ కనిపించవు.

నిపుణుల అభిప్రాయం ప్రకారం జనాభాలో 0.05 % నుండి 1.7% వరకు మధ్యలింగ లక్షణాలతో జన్మించే అవకాశం ఉంది. ఇందులో అత్యధిక సంఖ్య (1.7%) సహజంగా ఎర్రని జుత్తుగలవారి సంఖ్య తో సమానం.

మధ్యలింగి ఐ ఉండడం భౌతిక శారీరక లింగ లక్షణాలకు సంబంధించిన విషయం. మరియు ఇది ఒక వ్యక్తి యొక్క లైంగికత (sexual orientation), జెండర్ గుర్తింపుకు సంబంధించినది కాదు. ఒక మధ్యలింగ వ్యక్తి స్ట్రైట్, గే, లెస్బియన్, బైసెక్సువల్ లేదా ఎసెక్సువల్ కావచ్చును. అంతేకాక వారు స్త్రీ గాగాని, పురుషునిగాగాని లేదా ఎటూకాని వారినిగానూ గుర్తించుకోవచు.

వారి శరీర లక్షణాలు సాధారణానికి భిన్నంగా ఉండుట వల్ల, చిన్నవారినేమి, పెద్దవారినేమి, మధ్యలింగ వ్యక్తులను, కళంకులుగా (లోపమున్నవారిగా) ఎంచి, అనారోగ్యం నుండి రక్షింపబడే హక్కు, శారీరక సమగ్రత, హింస, చిన్నచూపు నుండి రక్షణ, సమానత, మరియు వివక్ష వంటి పలురకాల మనవే హక్కుల ఉల్లంఘనకు గురికాబడుతూ ఉంటారు.

### భౌతిక సమగ్రత

సమాజానికి ఆమోదయోగ్యమైన స్టీరియోటైప్ (stereotype) కు సరిపడేవిధంగా మార్చడానికిగాను మధ్యలింగ శిశువును అనవసరమైన శస్త్రచికిత్సలు తదితర వైద్య విధానాలకు గురిచేస్తూ ఉండడం పరిపాటి.

చాల సందర్భాలలో తిరిగి తిరిగి సరిచేయలేని (irreversible) ఇలాంటి వైద్య విధానాలు మధ్యలింగ వ్యక్తులను శాశ్వత వ్యంధత్వం, బాధ, స్వాధీనం కోల్పోవడం, లైంగిక స్పర్శను కోల్పోవడం, మాంద్యము, (depression) వంటి జీవితాంతం తీరని మానసిక వ్యధలకు గురైయ్యేలా చేస్తాయి. సంబంధిత వ్యక్తినుండి (చాల సందర్భాలలో తనకై తాను నిర్ణయం తీసుకోలేనంత చిన్న వయస్సు వారు) పూర్తి, అవగాహనతో, స్వచ్ఛందంగా ఇచ్చిన అనుమతి లేకుండానే నిత్యం జరుగుతున్న ఇలాంటి వైద్య విధానాలు వారి శారీరిక సమగ్రత హక్కును, హింస, అనాదరణ, ప్రమాదకర ఆచరణలకు దూరంగా ఉండే హక్కును హరించవచ్చును.

ఇలాంటి పద్ధతులను తరచు సంస్కృతి, లింగ బేధము మరియు మధ్యలింగ వ్యక్తుల పట్ల వ్యత్యాసము చూపే నమ్మకాలతోను, సభ్య సమాజంలో ఇముడ్చుకోడం అనే సాకుతో సమర్థించుకుంటూ ఉంటారు.

వివక్షతో కూడిన వైఖరి బలవంతపు చికిత్సాలు, భౌతిక సమగ్రతకు భంగం కలిగించడం వంటి మానవ హక్కుల ఉల్లంఘనకు ఎన్నటికీ న్యాయం చేయలేదు. వారిపట్ల వ్యత్యాసము చూపే ప్రమాదకర స్టీరియోటైప్స్ ను చిన్నచూపు లాంటి వ్యవహారాలను ప్రోత్సాహించడం, సమర్థించడం కాక వాటికి వ్యతిరేకంగా పోరాడవలసిన బాధ్యత రాష్ట్రానికి ఉంది. ఇలాంటి పద్ధతులను, కొన్ని సందర్భాలలో, ఆరోగ్య దాయక పద్ధతులుగా సమర్థించుకునే అవకాశం కూడా ఉంది. కానీ ఇవి తరచూ భౌతిక సమగ్రతను రక్షించలేని వ్యక్తిగత స్వాభిమానాన్ని గౌరవించలేని మరియు ప్రత్యాన్మాయ పరిష్కరాల అవకాశాలను గమనించని, బలహీనమైన తర్కంపైనే ఆధారపడిన సమర్థనాలే.

దురదృష్టవశాత్తు, అలాంటి తప్పుడు నమ్మకాలను, సామాజిక ఒత్తిడులను వైద్యులు మధ్యలింగుల తల్లిదండ్రులు ప్రతిబింబిస్తూ ఉంటారు, వారు, ఎలాంటి వైద్యవసర సూచనలు లేకున్నా, త్వరపడవలసినంత అత్యావశ్యకత గాని లేకున్నా, ఆ పద్ధతుల ద్వారా మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుందనడం నిజం, అలాంటి పద్ధతులకు తమ అంగీకారాన్ని, మద్దత్తును ఇచ్చే అవకాశం ఉండవచ్చు. ఈ అంగీకారాలు తరచూ దానివల్ల ఉత్పన్నమైయే తత్కాల లేదా దీర్ఘకాలిక పర్యవసానాలపై సరైన సమాచారం లేకపోవడం వల్లను, peer (సమకాలీన) సహాయకులతో సంబంధ భాంధవ్యాలు లేకపోడం, మధ్యలింగ పెద్దలతోగాని వారి కుటుంబాలతో సంబంధాలు లేకపోవడం కారణం.

చాలామంది మధ్యలింగ యవ్వనులు, వయోజనులు వారి బాల్యంలో అటువంటి శస్త్రచికిత్సలు గురైఉండడం వారి మధ్యలింగ లక్షణాలను చెరిపివేయడానికి జరిగిన ప్రయత్నాల వెనుక సిగ్గు, వివక్ష యొక్క వత్తిడిని, శాస్త్రచికిత్స వల్ల ఏర్పడిన వికృతమైన, బాధాకరమైన మాచలవల్ల ఎంత శారీరిక మానసిక వ్యధకు లోనై ఉంటారో, అర్థం చేసుకోవచ్చు. వారిలో చాలామంది బలవంతంగా వారికిసరిపడని లింగ, లైంగిక గుర్తింపు వర్గానికి వారిని నెట్టివేయబడినట్టుగా భావిస్తారు.

శరీరిక సమగ్రత, స్వయంప్రతిపత్తి పై తిరగవ్రాయలేని ప్రభావం చూపే వైద్య పరంగా అవసరంలేని, కోరుకోని ఆ వైద్య విధానాలను నిషేధించాలి. మధ్యలింగ శిశువులు వారి కుటుంబాలు సమగ్రమైన కౌన్సిలింగ్ మరియు సమకాలీనుల మద్దతు పొందగలిగి ఉండాలి.

## చిన్నచూపు

అనేక సందర్భాలలో మధ్యలింగ వ్యక్తులు, వారు మధ్యలింగ వ్యక్తి అని తెలిసినా లేదా వారు గుర్తించిన లైంగిక కట్టుబాట్ల పరిధిలో లేరని తెలిసినా, నాటినుండి వారు చిన్నచూపుకు, శోషణకు గురిచేయబడతారు. వ్యత్యాస భావనకు వ్యతిరేకమైన చట్టాలు సహజంగా మధ్యలింగ వ్యక్తుల పట్ల ఉన్న చిన్నచూపును నిషేధించలేవు పర్యవసానంగా వారు ఆరోగ్య సేవలు పొందుటలోను, విధ్యాభ్యాసంలోను, ప్రజా సౌకర్యాలలోను క్రీడలు, ఉద్యోగ సంబంధిత విషయాలలోనూ చిన్నకూపు, వ్యత్యాస భావనకు గురవుతారు.

ఆరోగ్య సేవలందించే నిపుణులకు సైతం, మధ్యలింగ వ్యక్తుల ఆరోగ్య అవసరాలపై అవసరమైన సముచితమైన శిక్షణ, అవగాహనా మరియు పరిజ్ఞానం లేకపోవడం వల్ల వారు మధ్యలింగ వ్యక్తుల ప్రత్యేక అవసరాలను పరిగణలోకి తీసుకోలేక పోతున్నారు. ఆ కారణంగా వారు ఉచితమైన సేవలుగాని, మధ్యలింగ వ్యక్తుల స్వయం ప్రతిపతిపై, వారి శరీర సమగ్రత, మరియు ఆరోగ్యంపై హక్కులమీద గౌరవం చూపలేకపోతున్నారు.

జనన ధ్రువీకరణ పత్రాలు, ఇతర అధికార పత్రాలలో నమోదైన విషయాలలో మార్పులు అవసరమైనప్పుడు చాలామంది మధ్యలింగ వ్యక్తులు అనేక విధాలైన అడ్డంకులు, వివక్ష ఎదుర్కోవలసి వస్తుంది.

మధ్యలింగ క్రీడాకారులు కొన్ని ప్రత్యేక అడ్డంకులను ఎదుర్కోవలసి వస్తున్నది. వారి ఈ భిన్న శరీర లక్షణాల కారణంగా పోటీలలోనుండి వారిని తొలగించిన సందర్భాలు చాల ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు వారు ఎంతగా వివక్షకు గురౌతున్నరో స్పష్టం చేస్తున్నాయి.

## పరిరక్షణ మరియు పరిహారం

మానవ హక్కుల ఉల్లంఘననుండి మధ్యలింగ వ్యక్తులకు రక్షణ కల్పించాలి. అలాంటి ఉల్లంఘన జరిగినప్పుడు పూర్తి స్థాయిలో పరిశోధించి ఉల్లంఘనకు పాల్పడినవారిని శిక్షించాలి. బాధితులకు సమర్థవంతమైన పరిష్కారంతోపాటు తగు పరిహారం మరియు ఆ చర్యకు సరైన విరుగుడు అందుబాటులో ఉండాలి.

వారి హక్కులపై ప్రభావం చూపే చట్టాలు, విధి విధానాలు నిర్ణయించే/ తాయారు చేసే సమయాలలో మధ్యలింగ వ్యక్తులను కూడా తప్పక సంప్రదించాలి.

### అనుకూల అభివృద్ధి సూచనలు

ఆస్ట్రేలియా 2013 లో Sex Discrimination Amendment (Sexual Orientation , Gender Identity and Intersex Status) Act – ను ఆమోదించింది. ఇది మధ్యలింగ వ్యక్తుల స్థితిని ఒక ప్రత్యేక వివక్ష నిషేధించవలసిన విషయంగా గుర్తించిన మొదటి చట్టము. ఆస్ట్రేలియా యొక్క సెనేట్ (పార్లమెంట్) మధ్యలింగ వ్యక్తులపై అనుమతిలేకుండా జరిగిన బలవంతపు కుటుంబ నియంత్రణ పద్ధతులపై పూర్తి స్థాయి విచారణ కూడా జరిపింది.

Gender Identity, Gender Expression and Sex Characteristics Act ను మాల్టా (Malta) 2015 లోనే ఆమోదించింది. ఇది బాలల లైంగిక లక్షణాలపై భౌతికంగా జరిగే చికిత్స, శస్త్రచికిత్సలపై నిషేధం విధించడానికి ఉద్దేశించిన మొదటి చట్టం. శరీర లక్షణాల కారణంగా వివక్ష చూపడాన్ని కూడా ఈ చట్టం నిషేధిస్తుంది.

### తీసులోవలసిన చర్యలు:

**రాష్ట్రాలు:**

* మధ్యలింగ శిశువుల లైంగిక లక్షణాలపై అనవసరమైన శత్రచికిత్సలు, వైద్య విధానాలు నిషేధించి వారి శరీర సమగ్రతను కాపాడి, వారి స్వాభిమానాన్నిగౌరవించాలి.

* మధ్యలింగ వ్యక్తులు, వారి కుటుంబాలకు, సమకాలీన మధ్యలింగ వ్యక్తుల అనుభవాలతో కూడిన సమంజసమైన కౌన్సిలింగ్ మరియు సహకారం అందించాలి.

* మధ్యలింగ లక్షణాల ప్రాతిపదికపై గాని స్థితిపై గాని, విద్య, ఆరోగ్యం, వృత్తి, క్రీడలు మరియు పౌర సేవలు పొందే చోట్ల వివక్షను నిషేధించాలి. సంబంధిత వివక్ష వ్యతిరేక అవకాశాల ద్వారా అలాంటి వివక్షను సంబోధించాలి.

* మధ్యలింగ వ్యక్తులపై జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను, వాటిని ప్రోత్సహిస్తున్న వారిని చట్టపరిధిలో విచారించాలి, మరియు బాధితులకు సమర్ధవంతమైన పరిష్కారం మరియు పరిహారం అందేలా చూడాలి.

* జాతీయ మానవ హక్కుల సంస్థలు మధ్యలింగ మానవ హక్కుల స్థితిపై పరిశోధన చేయడమే కాక వాటి అమలును పర్యవేక్షించాలి.

* మధ్యలింగ వ్యక్తుల జనన ధ్రువ మరియు ఇతర అధికార పత్రాలపై లింగ గుర్తింపును అవసరానికి సరిచేసుకునే సదుపాయం కల్పించే చట్టాలు తేవాలి.

* మధ్యలింగ వ్యక్తుల ఆరోగ్యం, మానవ హక్కులపై ఆరోగ్య సేవలందించే వారికి తగు శిక్షణ ఇవ్వాలి. మరియు మధ్యలింగ శిశువులు వారి తల్లిదండ్రులకు సమంజసమైన సలహాలు, సంరక్షణ కల్పించాలి. మధ్యలింగ వ్యక్తుల స్వయంప్రతిపత్తి, శరీర సమగ్రత, లైంగిక లక్షణాలపై గౌరవాదాయకంగా వ్యవహరించాలి.

* న్యాయ వ్యవస్థలో, వలస (immigration) ఆఫీసులలో, చట్టాలను అమలుజరిపే, ఆరోగ్య సేవలందించే, విద్య మరియు ఇతర సంస్థలలో పనిచేసేవారికి మధ్యలింగ వ్యక్తుల పట్ల గౌరవం, ఇతరులతో సమాన హోదాతో వ్యవహరించడంలో శిక్షణ అందేలా చూడాలి.

* పరిశోధన, చట్ట, రాజకీయ రంగాల అభివృద్ధి కార్యక్రమాలలో మధ్యలింగ వ్యక్తులను, సంఘాలను సంప్రదించడమేకాక వారు కూడా పాలుపంచుకునే అవకాశం కల్పించాలి.

**మీడియా:**

* వార్త పత్రికలలోనూ, టీవీ మరియు రేడియో కార్యక్రమాలలో మధ్యలింగ వ్యక్తుల వారి సంఘాల గళాన్ని చేర్చాలి.

* మధ్యలింగ వ్యక్తుల వారి మానవ హక్కుల ఆందోళనలకు తగు లక్ష్యమును, సమతౌల్యమైన గుర్తింపు కల్పించాలి.

* మధ్యలింగ వ్యక్తుల లైంగికత లింగ గుర్తింపు విషయంలో ఎలాంటి ఊహగానాలు లేకుండా నిజాలను మాత్రమే చూపాలి.

**మీ స్నేహితులు, ఇతరులు కూడా మధ్యలింగ వ్యక్తుల విషయాల పట్ల వైవిధ్యం చూపగలరు:**

* మధ్యలింగ వ్యక్తులపై వివక్ష, హింస చూసినప్పుడు దానికి వ్యతిరేకంగా మాటాడాలి.

* మధ్యలింగ వ్యక్తులు కూడా వివిధ లైంగికత, లింగ గుర్తింపులు కలిగి ఉండగలరని గుర్తుంచుకోవాలి.

**యునైటెడ్ నేషన్స్ వాస్తవ పట్టిక (factsheet) ధ్రువీకరణ/ అంగీకార పత్రము. (తెలుగులో)**
యునైటెడ్ నేషన్స్ మధ్యలింగ వాస్తవ పట్టిక, ఆసియా భాషలలోకి తర్జుమా ప్రాజెక్ట్ ఇంటర్.సెక్స్ ఆసియ (Intersex Asia) చే ప్రారంభించబడి RFSL చే స్పాన్సర్ చేయబడినది. ఈ సందర్భంగా Intersex Asia, హయాతి, మరియు శాంతి ప్రియ (శాంతి వర్ధన్) లకు వారు అందించిన సమాచారం, సవరణలు మరియు తర్జుమాలలో సహకారం కొరకు, ధన్యవాదములు తెలియచేస్తుంది.

యునైటెడ్ నేషన్స్ ఉచితము, సమాన ప్రచారం (UN Free & Equal Campaign) మరియు OHCHR నుండి ఈ తర్జుమా ప్రాజెక్ట్ సఫలీకృతం కావడానికి అనుమతి, సహకారం కొరకు మిక్కిలి ధన్యవాదములు. ఇది భారత దేశ భాషలలోకి మూల ఆంగ్ల భాష పత్రము నుండి అనధికార తర్జుమా. ఈ తర్జుమాను జాతీయ మధ్యలింగ ఉద్యమ కార్యకర్తల ద్వారా సరిచూసుకుని తగు విధంగా ధ్రువీకరించడం జరిగినది. యునైటెడ్ నేషన్స్ ఈ అనధికార పత్రం యొక్క ఖచ్చితత్వానికి (accuracy) ఏ విధమైన బాధ్యత వహించదు.

Produced by:

Source:

Our Sponsors:

Allies: